# అర్జీల కమిటి

## (రూల్ 247 & 248)

శాసనసభకు అర్జీలను సమర్పించవచ్చు. అర్జీల ద్వారా ప్రజలు తమ కష్టనిషూరాలను వివరిస్తూ వాటి నివారణోపాయలను కోరతారు.

**అర్జీల సమూనా:**

అర్జీలు శాసనసభను ఉద్దేశించాలి, అర్జీలలో గౌరవ ప్రదమైన భాషను వాడాలి. భాష మితంగా ఉండాలి. తీక్షణమైన, గౌరవహాని కల్గించు భాషను వాడరాదు. ఆ అర్జీలపై అర్జీదారు సంతకం చేయాలి.

**అర్జీలోని విషయం :**

అర్జీలోని విషయం అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయమై ఉండాలి. నిత్యం జరిగే మామూలు పరిపాలనా స్వభావంగల విషయానికి సంబంధించిన విషయాలు గల అర్జీలను సభకు సమర్పించటానికి అనుమతించరు.

**సమర్పించవలసిన విధానం :**

శాసనసభను ఉద్దేశించి సమర్పించే ప్రతి అర్జీని శాసనసభా సభ్యుడు సమర్పించాలి. ఆ సభ్యుడు ఆ అర్జీలో పేర్కొన్న విషయాలకు, వాటి నిజాయతీకి బాధ్యత వహించాలి. అర్జీని సమర్పించు సభ్యుడు ఆ అర్జీని సభాపతికి చూపి దానిని సమర్పించటానికి ఆయన సమ్మతిని పొందాలి. ఆ విధంగా సభ్యుడు సభాపతి అనుమతిని పొందిన మీదట, ఏ రోజైనా ప్రశ్నల సమయం తర్వాత, ఆ దిన కార్యక్రమమును ప్రారంభించటానికి పూర్వం ఆయన దానిని సభకు సమర్పించవచ్చు.

అర్జీని సమర్పించే సభ్యుడు "..................... గురించి ..................." అర్జీదార్లు సంతకం చేసిన అర్జీని నేను సమర్పిస్తున్నాను. అటువంటి వాటిపై ఎటువంటి చర్చ ఉండదు.

**అర్జీల సమితి ఏర్పాటు :**

సభాపతి అర్జీల సమితిని ఏర్పాటు చేస్తారు. ఉపసభాపతి అర్జీల సమితి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఏడుగురు సభ్యులకు మించకుండా ఈ కమిటీ నియమింపబడుతుంది.

**మంత్రి సమితి సభ్యుడుగా ఉండరాదు :**

సమితిలో మంత్రి సభ్యుడుగా ఉండరాదు. కమిటి సభ్యులలో ఎవరైనా మంత్రిగా నియమితమైతే ఆయన మంత్రిగా నియమితమైన తేదీ నుండి ఈ కమిటీలో సభ్యత్వాన్ని కోల్పోతాడు.

**విధులు : (రూల్ 248)**

కమిటి తనకు పంపిన ప్రతి అర్జీని, ఆ అర్జీలో పేర్కొన్న విషయాలను పరిశీలిస్తుంది. కమిటి తనకు యుక్తమని తోచినట్టి సాక్ష్యాన్ని స్వీకరిస్తుంది. కమిటీ నివేదికను తయారుచేసి సభకు సమర్పిస్తుంది. పరిశీలనలోయున్న

అంశానికి వర్తించే విధంగా నిర్దుష్టంగా పరిష్కార చర్యలను లేదా అటువంటి సమస్యలను భవిష్యత్ లో నివారించుటకు తగు చర్యలను కమిటీ సూచించవచ్చు. సమితి తన నివేదికను సభకు సమర్పించిన పిమ్మట ఆ నివేదిక ప్రతిని సంబంధిత ప్రభుత్వ శాఖకు పంపుతారు. ప్రభుత్వ శాఖ దానిపై చర్యతీసుకుంటుంది.



11

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

## అర్జీల కమిటి




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.